TGTEL/26/A5513

వార్తా దీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 67 | 29, మంగళవారం,సెప్టెంబర్, 2026 | వెల: 02 | పేజీలు:04

టీజీపీఎస్సీ కీలక ప్రకటన

పలు ఉద్యోగ పరీక్షల షెడ్యూల్ విడుదల

- టీజీపీఎస్సీ పలు ఉద్యోగ పరీక్షల షెడ్యూల్ విడుదల
- అక్టోబర్, నవంబర్ నెలల్లో పరీక్షల నిర్వహణ
- అసిస్టెంట్ సైంటిస్ట్, ఏఈఈ, డీఈవో పోస్టులకు తేదీల ఖరారు

తెలంగాణలోని నిరుద్యోగులకు కీలక సమాచారం. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌చూస్తున్న పలు కీలక పోస్టులకు సంబంధించిన పరీక్షల తేదీలను టీజీపీఎస్సీ ప్రకటించింది.విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) పరిధిలోని అసిస్టెంట్ సైంటిస్ట్ పోస్టులకు అక్టోబర్ 24న, అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టులకు అక్టోబర్ 26న పరీక్షలు నిర్వహించనున్నారు.

...మిగతా 2 లో...

ఓటుకు నోటు కేసు

- ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట
- రూ. 50 లక్షల ఈడీ అటాచ్‌మెంట్‌ను రద్దు చేసిన అప్పిలేట్ ట్రైబ్యునల్
- డబ్బు ఏసీబీ అధీనంలో ఉన్నందున జప్తు చెల్లదని తీర్పు
- రేవంత్ రెడ్డి సహా మరో ముగ్గురికి అనుకూలంగా అనుకూలంగా ఉత్తర్వులు

2 లో



సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

అప్పుడే పుట్టిన పిల్లలకు

బంగారు ఉంగరాల పథకం

ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న తమిళనాడు సీఎం..!

తమిళనాడు సీఎం జోసెఫ్ విజయ్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకున్నారు. ఎన్నికల మేనిఫెస్టో లో పేర్కొన్నట్టుగానే ప్రభుత్వ ఆస్పత్రుల లో జన్మించిన ప్రతి చిన్నారికి ఒక గ్రాము బంగారు ఉంగరం అందజేసే పథకాన్ని ఇవాళ ప్రారంభించారు. మధురై లోని రాజాజీ ప్రభుత్వ ఆసుపత్రి లో విజయ్ స్వయంగా పిల్లలకు బంగారు ఉంగరాలు తొడిగారు.

తెలంగాణ స్థానికతపై సుప్రీంకోర్టు

మరోసారి స్పష్టత



-నాలుగేళ్ల నిరంతర విద్య నిబంధన తప్పనిసరి అని పునరుద్ఘాటన
-స్థానికతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం
-రాష్ట్రపతి ఉత్తర్వులను, తెలంగాణ జీవోను సమర్థించిన న్యాయస్థానం

మిగతా 2 లో

యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్..

తాత్కాలిక స్టే

ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ

యూపీఐ లావాదేవీలు రూ.2 వేలు దాటితే, ఎండీఆర్ వసూల్ చేయనున్నట్లు కేంద్రం పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ కేంద్రంతో పాటు ఆర్బీఐ, ఎన్పీసీఐలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కమర్షియల్ యూఐపీ లావాదేవీలపై ఛార్జీలు వసూల్ చేయడాన్ని పిల్‌లో ప్రశ్నించారు. చీఫ్ జస్టిస్ సూఅంజన్ దత్తా ఆ పిటీషన్ వేశారు.సెప్టెంబర్ 14, 15 తేదీల్లో కేంద్ర ఆర్థిక శాఖ ఇచ్చిన గెజిటెడ్ నోని కేంద్రంతో పాటు ఇతరులకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. చట్టపరంగా ఇది చిన్న సమస్య అని, కానీ సాంకేతికంగా పెద్ద సమస్యగా ఉందని కోర్టు చెప్పింది. ఎండీఆర్ వసూల్ చేయాలనుకోవడం పన్నా లేక ఫీజా అని కోర్టు అడిగింది. ఒకవేళ ఫీజు కాకుంటే ఆదేశాలు ఎందుకని ప్రశ్నించింది.వ్యాపారిపై ఎండీఆర్‌ను వసూల్ చేయాలనుకుంటున్న కేంద్రం ఆదేశాలపై స్టే ఇచ్చేందుకు సుప్రీం నిరాకరించింది. 2 వేల ట్రాన్స్‌ఫర్ దాటితే, అక్టోబర్ 15 నుంచి ఎండీఆర్ ఛార్జీలు వసూల్ చేయనున్నారు.

లవ్లీ యూనివర్సిటీలో తగ్గిన ఉద్రిక్తత..

స్వగ్రామాలకు తరలివెళ్తున్న విద్యార్థులు

పగ్వారా: పంజాబ్‌లోని కపుర్తలా జిల్లాలో ఉన్న లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ(ఎల్పీయూ)లో ఆదివారం భీకర వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. హింసాత్మక ఘటనల తర్వాత సోమవారం ఆ వర్సిటీలో పరిస్థితి శాంతించింది. 10 రోజులు సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు స్వంత ఊళ్లకు వెళ్తున్నారు. విధ్వంసానికి పాల్పడేవారిపై చర్యలు తీసుకుంటామని పంజాబ్ డీజీపీ వార్నింగ్ ఇచ్చారు. జాతీయ రహదారి-44పై 15 గంటలుగా స్తంభించిన ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ప్రస్తుతం యూనివర్సిటీలో భారీ స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేశారు. జలంధర్-పగ్వారా హైవే .. విద్యార్థులు, వారి తల్లితండ్రులతో నిండిపోయింది.ఎల్పీయూ క్యాంపస్‌లో జరిగిన హింస వల్ల చాలా వరకు ప్రాపర్టీ డ్యామేజ్ అయ్యింది. బయటివాళ్ల వల్లే ఆ నష్టం జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. యూనివర్సిటీ క్యాంపస్ పరిసరాల్లో విద్యార్థిని ఓ బయటి వ్యక్తి మహిళా రేప్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం లవ్లీ వర్సిటీ విద్యార్థులు భారీ ఆందోళన చేపట్టారు. ప్రాపర్టీని డ్యామేజ్ చేసి, సమీప హైవేను బ్లాక్ చేశారు. ఆదివారం సాయంత్రం పోలీసులపై రాళ్లు రువ్వి, వాళ్ల వాహనాలకు నిప్పుపెట్టారు.



కాలుష్యంపై ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం..

నవంబర్ 1 నుంచి కఠిన నిబంధనలు

- ఢిల్లీలో వాయు కాలుష్య నియంత్రణకు ముందస్తు చర్యలు
- నవంబర్ 1 నుంచి రెట్టింపు కానున్న పార్కింగ్ ఛార్జీలు
- ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఆదేశాలు

TGTEL/26/A5513
వార్తదీపిక

ఓటుకు నోటు కేసు
సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

2015 నాటి సంచలనాత్మక 'ఓటుకు నోటు' కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భారీ ఊరట లభించింది. ఈ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జారీ చేసిన రూ. 50 లక్షల ఆస్తుల జప్తు (అటాచ్‌మెంట్) ఉత్తర్వులను అప్పిలేట్ ట్రైబ్యునల్ రద్దు చేసింది. రేవంత్ రెడ్డితో పాటు ఈ కేసులోని ఇతర నిందితులకు కూడా అనుకూలంగా ఈ తీర్పు వెలువడింది.

జస్టిస్ మునీశ్వర్ నాథ్ భండారీ నేతృత్వంలోని ధర్మాసనం ఈ నెల 14న ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. కేసులో స్వాధీనం చేసుకున్న రూ. 50 లక్షల నగదును ఇప్పటికే అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) సీజ్ చేసి, ట్రయల్ కోర్టులో జమ చేసిందని పిటిషనర్లు తమ వాదనలు వినిపించారు. ఈ వాదనలతో ఏకీభవించిన ట్రైబ్యునల్, వివాదాస్పద నగదు ఇప్పటికే కోర్టు అధీనంలో ఉన్నప్పుడు, దానికి సమానమైన మరో మొత్తాన్ని మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద జప్తు చేయడం చెల్లదని స్పష్టం చేసింది. నిందితులు ఆ ఆస్తులను బదిలీ చేసే అవకాశం లేనందున ఈడీ అటాచ్‌మెంట్ అవసరం లేదని ధర్మాసనం పేర్కొంది.

2015లో రేవంత్ రెడ్డి టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో, ఎమ్మెల్సీ ఎన్నికల వేళ ఈ కేసు నమోదైంది. నామినేటెడ్ ఎమ్మెల్యే ఎల్విస్ స్టీఫెన్‌సన్‌కు రూ. 5 కోట్ల ఒప్పందంలో భాగంగా రూ. 50 లక్షల అడ్వాన్స్ ఇవ్వజూపారనే ఆరోపణలపై ఈ కేసు నమోదైంది. ఆ రూ.50 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ తెలిపింది. ఈ ఏసీబీ కేసును ఆధారంగా చేసుకునే ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసి ఆస్తులను అటాచ్ చేసింది. ఈడీ అటాచ్‌మెంట్‌ను ఖరారు చేస్తూ 2022లో వెలువడిన ఉత్తర్వులను సవాలు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, వేం కృష్ణ కీర్తన్, రుద్ర శివకుమార్, ఉదయ్ సింహా, బిషప్ హ్యారీ సెబాస్టియన్ అప్పిలేట్ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. సుదీర్ఘ విచారణ అనంతరం తాజాగా వారికి అనుకూలంగా తీర్పు వెలువడింది.

కాలుష్యంపై ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం
నవంబర్ 1 నుంచి కఠిన నిబంధనలు

ప్రతి ఏటా శీతాకాలంలో తీవ్ర వాయు కాలుష్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వం ముందస్తు నియంత్రణ చర్యలకు ఉపక్రమించింది. కాలుష్య తీవ్రతను తగ్గించే లక్ష్యంతో 2026 నవంబర్ 1వ తేదీ నుంచి కఠిన నిబంధనలను అమలు చేయనున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా పార్కింగ్ ఛార్జీలను రెట్టింపు చేయడంతో పాటు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని తప్పనిసరి చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.కొత్త నిబంధనల ప్రకారం, నవంబర్ 1 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు కేవలం 50 శాతం సిబ్బందితోనే కార్యకలాపాలు సాగించాలి. మిగిలిన 50 శాతం మంది ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ వెసులుబాటు కల్పించాలని స్పష్టం చేసింది. వీటితో పాటు, నగర వ్యాప్తంగా భవన నిర్మాణ, కూల్చివేత పనులపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిషేధం విధించింది. వాహనాల వినియోగాన్ని నియంత్రించేందుకు ఈ కాలంలో పార్కింగ్ ఫీజులను కూడా రెట్టింపు చేయనున్నట్లు వెల్లడించింది.శీతాకాలంలో ఉష్ణోగ్రతలు పడిపోవడం, పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానాలలో పంట వ్యర్థాలను కాల్చడం, వాహన కాలుష్యం, నిర్మాణ రంగ ధూళి, దీపావళి బాణసంచా, పారిశ్రామిక ఉద్గారాల వంటి కారణాలతో ఢిల్లీ నగరం ప్రతి ఏటా గ్యాస్ ఛాంబర్‌ను తలపిస్తోంది. దట్టమైన పొగమంచు కారణంగా ప్రజలు శ్వాసకోశ సమస్యలు బారిన పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ చర్యల ద్వారా శీతాకాలంలో కాలుష్య తీవ్రతను కొంతమేరకైనా తగ్గించవచ్చని అధికారులు భావిస్తున్నారు.

అప్పుడే పుట్టిన పిల్లలకు బంగారు ఉంగరాల పథకం.. ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న తమిళనాడు సీఎం..!

మాతృత్వానికి గౌరవ సూచికంగా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలను ప్రోత్సహించడం లక్ష్యంగా టీవీకే పార్టీ చీఫ్ విజయ్ ఎన్నికల వేళ బంగారు ఉంగరం హామీ ఇచ్చారు. ఈ పథకం కోసం ప్రభుత్వం రూ.755.83 కోట్లు కేటాయించింది. జూన్ 22 నుంచి పుట్టిన ప్రతి చిన్నారికీ ఇది వర్తించనుంది. ఇప్పటికే 1.28 లక్షల ఉంగరాలను ప్రభుత్వం సిద్ధం చేసినట్లు సమాచారం. తమిళంలో ఈ పథకం పేరు 'థాయ్‌మామన్ తంగ మొతిరమ్ థిట్టమ్'. తెలుగులో మేనమామ ఇచ్చే బంగారు ఉంగరం అని అర్థం వస్తుంది.

తెలంగాణ స్థానికతపై సుప్రీంకోర్టు మరోసారి స్పష్టత

తెలంగాణలో స్థానికత (లోకల్ స్టేటస్) అర్హత సాధించడానికి నాలుగేళ్ల నిరంతర విద్యాభ్యాస నిబంధన తప్పనిసరి అని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. ఈ నిబంధన ఏకపక్షంగా ఉందంటూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేస్తూ, రాష్ట్రపతి ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది.జెల్లా అంకిత అనే విద్యార్థిని దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ పి.ఎస్. నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. అర్హత పరీక్షకు ముందు వరుసగా నాలుగేళ్ల పాటు తెలంగాణలో విద్యాభ్యాసం చేసి ఉండాలన్న నిబంధనను పిటిషనర్ సవాల్ చేశారు. అయితే, ఈ వాదనను తోసిపుచ్చిన ధర్మాసనం, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సంబంధిత జీవోను సమర్థించింది.ఎంబీబీఎస్ వంటి వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు స్థానిక రిజర్వేషన్ పొందాలంటే, విద్యార్థి క్వాలిఫైయింగ్ పరీక్షకు ముందు కనీసం నాలుగేళ్ల పాటు తెలంగాణలోనే చదివి ఉండాలని ధర్మాసనం స్పష్టం చేసింది. గతంలో జస్టిస్ బి.ఆర్. గవాయ్ ధర్మాసనం వెలువరించిన తీర్పును ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ, దానిని న్యాయస్థానం పునరుద్ఘాటించింది.ఈ తీర్పుతో తెలంగాణలో స్థానికతకు సంబంధించిన నిబంధనలపై నెలకొన్న సందిగ్ధతకు తెరపడినట్లయింది. నాలుగేళ్ల నిరంతర విద్యాభ్యాసం అనే నిబంధన చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతుందని, దీనిని కచ్చితంగా పాటించాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

చీఫ్ ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి లో

కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు

-భారీ ర్యాలీ, సభ నిర్వహించి , అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పణ-ఓట్ల తొలగింపే లక్ష్యంగా ఎంపీ సురేష్ షెట్కార్

-అర్హులైన ఒక్క ఓటు కూడా తొలగిపోకూడదు: నిర్మలా జగ్గారెడ్డి

-ఓటర్ల హక్కుల పరిరక్షణకు బూత్ స్థాయిలో అప్రమత్తంగా ఉండాలి: చంద్రశేఖర్ రెడ్డి





ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఓట్లను తొలగించడమే లక్ష్యంగా ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కొనసాగుతోందని మెదక్ ఎంపీ సురేష్ షెట్కార్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఓట్ల గల్లంతు, ఎన్నికల కమిషన్‌పై నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. రామ్ నగర్ రామ్ మందిర్ వద్ద గల జగ్గారెడ్డి ఇంటి నుండి మొదలుకుని పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేశారు. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సభలో ఎంపీ సురేష్ షెట్కార్, డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడారు.అనంతరం జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం లో అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు ఓట్ చోరీపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పోరాటం: సురేష్ షెట్కార్ఎంపీ సురేష్ షెట్కార్ మాట్లాడుతూ.. ఓట్ చోరీ అంశంపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాటం చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో పార్లమెంట్‌లో ధర్నాలు, ఆందోళనలు నిర్వహించినప్పటికీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తమ కార్యక్రమాలను కొనసాగించిందని ఆరోపించారు. బీహార్, బెంగాల్ ఎన్నికల్లో భారీగా ఓట్లను తొలగించి బీజేపీ అధికారంలోకి వచ్చిందని ఆయన ఆరోపించారు.ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లోనూ ూ×= పేరుతో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కొనసాగుతోందని, తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఈ ప్రక్రియపై అప్రమత్తంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాల్సిన అవసరం ఉందని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎన్నికల వ్యవస్థ చర్యలు తీసుకోవాలని సురేష్ షెట్కార్ కోరారు.అర్హులైన ఒక్క ఓటు కూడా తొలగిపోకూడదు: నిర్మలా జగ్గారెడ్డిమాజీ డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. ూ×= ప్రక్రియలో పెద్ద సంఖ్యలో ఓటర్లకు అభ్యంతరాలు, నోటీసులు రావడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ముఖ్యంగా మైనారిటీలు, ఎస్సీలు, పేదలు, బలహీన వర్గాలకు చెందిన అర్హులైన ఓటర్ల ఓట్లు తొలగిపోకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందన్నారు.ఏళ్లుగా ఒకే ప్రాంతంలో నివసిస్తూ, నిరంతరం ఓటు హక్కును వినియోగించుకుంటున్న వారికి సైతం నోటీసులు రావడానికి కారణమేంటని ఆమె ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో బూత్‌ల వారీగా పరిశీలిస్తే ఓటర్లకు నోటీసులు రావడం, వివిధ రకాల ధ్రువపత్రాలు సమర్పించాలని కోరడం వంటి అంశాలు తమ దృష్టికి వస్తున్నాయని తెలిపారు.ఓటు హక్కుకు సంబంధించిన ఏ అక్రమాన్నైనా ప్రశ్నించాల్సిన అవసరం ఉందని నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఓట్ చోరీ అంశాన్ని దేశవ్యాప్తంగా ప్రజల ముందుకు తీసుకెళ్లారని గుర్తుచేశారు. అర్హులైన ఒక్క ఓటు కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగిపోకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బూత్ స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.బూత్ స్థాయిలో అప్రమత్తంగా ఉండాలి: చంద్రశేఖర్ రెడ్డిడీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ నిశితంగా పరిశీలిస్తోందన్నారు. ప్రతి బూత్‌లో ఓటర్ల వివరాలను పరిశీలించి, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉన్నాయా లేదా అన్నది నిర్ధారించాల్సిన అవసరం ఉందన్నారు.ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన హక్కు అని, అర్హత ఉన్న ఏ ఒక్కరి పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా కాంగ్రెస్ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన సమాచారం, ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు పార్టీ శ్రేణులు సహకరించాలని చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ కంటెస్టెడ్ ఎంపీ నీలం మధు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధారాణి, సంగారెడ్డి జిల్లా నలుమూలల నుండి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు

విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు

హెర్త బిపీక న్యూస్ :



ఎస్ఎఫ్ఐ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో నూతన జిల్లా కార్యదర్శిగా టి. అర్జున్, జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మణ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీ సభ్యులుగా ముస్కాన్, మహేశ్వరి, ప్రేమ్ దాస్, కృపా సాగర్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కార్యదర్శి టి. అర్జున్ మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తే, వాటి పరిష్కారం కోసం రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేసే వరకు ఎస్ఎఫ్ఐ పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన జిల్లా కమిటీ సభ్యులు ముస్కాన్, మహేశ్వరి, ప్రేమ్ దాస్, కృపా సాగర్ పాటు ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్లిష్టమైన ఛాతీ వ్యాధుల చికిత్సలో మినిమల్లీ ఇన్వేజివ్ థొరాసిక్ సర్జరీ

హైదరాబాద్, తెలంగాణ మంజీరా న్యూస్ :

యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ తన అధునాతన థొరాసిక్ సర్జరీ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేస్తోంది. ఊపిరితిత్తులు, అన్ననాళం, మీడియాస్టినం, డయాఫ్రామ్, ఛాతీ గోడలకు సంబంధించిన వ్యాధుల నిర్ధారణ, చికిత్సలో మినిమల్లీ ఇన్వేజివ్ మరియు రోబోటిక్-అసిస్టెడ్ విధానాలను విస్తృతంగా అందిస్తోంది. లంగ్ క్యాన్సర్, ఈ సోఫేజియల్ క్యాన్సర్, మీడియాస్టినల్ ట్యూమర్లు, క్లిష్టమైన ఛాతీ సమస్యలపై అవగాహన పెరగడం, ముందస్తు నిర్ధారణ పెరగడంతో పాటు, ఆసుపత్రి రోగులకు సురక్షితమైన, ఖచ్చితమైన శస్త్రచికిత్సా ఎంపికలను అందిస్తోంది. ఇవి త్వరిత కోలుకోవడం, మెరుగైన ఫలితాలపై దృష్టి పెడతాయి. థొరాసిక్ సర్జరీ అనేది గుండెను మినహాయించి ఛాతీలోని వ్యాధుల చికిత్సకు ప్రత్యేకించిన విభాగం. కొన్ని క్లిష్టమైన కేసుల్లో సాంప్రదాయ ఓపెన్ సర్జరీ అవసరమైనప్పటికీ, వీడియో-అసిస్టెడ్ థొరాకోస్కోపిక్ సర్జరీ, రోబోటిక్, అసిస్టెడ్ థొరాసిక్ సర్జరీ, వంటి మినిమల్లీ ఇన్వేజివ్ పద్ధతులు రోగుల సంరక్షణను మార్చేశాయి. ఇవి శస్త్రచికిత్స గాయాన్ని తగ్గించి, నొప్పిని తగ్గించి, ఆసుపత్రి విడుదలను త్వరగా చేసి, రోగులు త్వరగా సాధారణ జీవితానికి తిరిగి రావడానికి సహాయపడతాయి. ఆరోగ్యకరమైన కణజాలాన్ని సాధ్యమైనంతవరకు కాపాడుతూ ఖచ్చితమైన విధానాలు చేయడానికి కూడా ఇవి వీలు కల్పిస్తాయి. యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ థొరాసిక్ సర్జన్ డాక్టర్ రోహన్ రెడ్డి సి మాట్లాడుతూ గత దశాబ్దంలో ఆధునిక థొరాసిక్ సర్జరీ గణనీయంగా అభివృద్ధి చెందింది. నేడు మినిమల్లీ ఇన్వేజివ్, రోబోటిక్- అసిస్టెడ్ పద్ధతులు అనేక క్లిష్టమైన థొరాసిక్ సమస్యలను ఎక్కువ ఖచ్చితత్వంతో చికిత్స చేయడానికి వీలు కల్పిస్తున్నాయి. అదే సమయంలో రోగులపై శస్త్రచికిత్స భారాన్ని తగ్గిస్తున్నాయి. ముందస్తు నిర్ధారణ, అధునాతన శస్త్రచికిత్స నైపుణ్యం, బహుళ విభాగాల క్యాన్సర్ సంరక్షణ కలిసి రోగులకు విజయవంతమైన చికిత్స, త్వరిత కోలుకోవడం, మెరుగైన జీవన నాణ్యతను అందిస్తాయి. అత్యాధునిక సాంకేతికతను కరుణతో కూడిన సంరక్షణతో కలిపి వ్యక్తిగత చికిత్సా ప్రణాళికలు అందించడమే మా లక్ష్యమన్నారు.ఆసుపత్రి అధునాతన ఆపరేషన్ థియేటర్లు, హై-డెఫినిషన్ ఇమేజింగ్ సిస్టమ్స్, రోబోటిక్ సర్జికల్ ప్లాట్‌ఫారమ్‌లు, థొరాసిక్ సర్జన్లు, పల్మనాలజిస్టులు, ఆంకాలజిస్టులు, రేడియాలజిస్టులు, అనస్థీషియాలజిస్టులు, క్రిటికల్ కేర్ నిపుణులతో కూడిన బహుళ విభాగాల బృందంతో ఈ సేవలను అందిస్తోందని తెలిపారు.

కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీనామా చేయాలి
డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖ రెడ్డి





వార్త బిపీక న్యూస్ :

కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్వర్ రాజీనామా చేయాలని డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖ రెడ్డి డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన దేశవ్యాప్త నిరసన పిలుపులో భాగంగా సోమవారం నాడు సంగారెడ్డిలో పాత బస్టాండు అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆందోళన చేపట్టారు. డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలను వివిధ మార్గాల్లో భయపెట్టి అధికారంలో కొనసాగాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సంఘం పనితీరు, ఓటర్ల జాబితా సవరణపై తీవ్ర విమర్శలు చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై పారదర్శకత, వివరణ కోరుతూ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నామన్నారు. మాజీ డి సి సి అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ఓట్ల చోరీ అంశాన్ని రాహుల్ గాంధీ గత రెండేళ్లుగా చెపుతున్నారని అన్నారు.ఎన్నికలు జరిగిన ప్రతిసారీ బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని కాంగ్రెస్ ఆరోపిస్తూ వస్తుందన్నారు తనకు కూడా 14 రకాల పత్రాలు సమర్పించిన ప్పటికీ నోటీసు వచ్చిందని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ప్రజలంతా ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ఎస్ఐర్ కు సంబంధించి అన్ని పత్రాలు సమర్పించినప్పటికీ నారాయణఖేడ్ నియోజకవర్గంలో రెండు లక్షల ఓట్లకు సంబంధించి సుమారు 40 వేల మందికి నోటీసులు వచ్చాయని తెలిపారు. దళితులు, మైనార్టీలను లక్ష్యంగా చేసుకుని ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్నారని ఆరోపించారు. జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీ సురేష్ షెట్కర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన బీహార్, పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ ఆరోపిస్తోందన్నారు. ఇదే విధానాన్ని దక్షిణ భారతదేశంలోనూ కొనసాగించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రతి నియోజకవర్గంలో వేలాది ఓట్లు తొలగించారన్న ఆరోపణలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని అన్నారు. . ప్రతి నియోజకవర్గంలో వేలాది ఓట్లు తొలగించారన్న ఆరోపణలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని అన్నారు. రాజ్యాంగాన్ని, ఓటు హక్కును పరిరక్షించేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు.అనంతరం కలెక్టరేట్ లోని అడిషనల్ కలెక్టర్ సంగీత కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ ఇంచార్జీ నీలం మధు ముదిరాజ్, కాంగ్రెస్ మహిళా నాయకురాలు కాటా సుధారాణి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తూపాజి అనంతకిషన్, సీడీసీ చైర్మన్ రాత్రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ కూన వనిత సంతోష్, సదాశివపేట మున్సిపల్ చైర్పర్సన్ అంజమ్మ, కిరణ్ గౌడ్, కూన సంతోష్, గంగేరి శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థికి బి.ఎస్.ఆర్ చేయూత

వార్త బిపీక న్యూస్ ::

పెద్దేముల్ మండల పరిధిలోని మారేపల్లి గ్రామానికి చెందిన చిన్నప్ప కుమార్తె మహేశ్వరి ఎంబీబీఎస్ సీటు సాధించడం పై ఆర్.బి. ఓ.ఎల్. సి. ఇ.ఓ.,సీనియర్ కాంగ్రెస్ నాయకులు భుజాన్ని శ్రీనివాస్ రెడ్డి అభినందనలు తెలిపారు.జయశంకర్ భూపాలపల్లి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించిన మహేశ్వరుని సోమవారం ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుంచి కష్టపడి చదివి వైద్య విద్యలో ప్రవేశం పొందడం అభినందనీయం అన్నారు, లక్ష్యాన్ని సాధించే వరకు పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. భవిష్యత్తులో మంచి వైద్యురాలుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. వైద్య విద్యకు సంబంధించిన ఖర్చులకోసం మహేశ్వరికి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తానన్నారు. మహేశ్వరి మెడికల్ సీటు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.





TGTEL/26/A5513 వార్త దీపిక

సన్మార్గంలో సాగుదాం..!

ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి, మాణిక్ రావు

భక్తిశ్రద్ధలతో శత సహస్ర లక్ష జప యజ్ఞం

సంగారెడ్డి, సెప్టెంబర్ 28, వార్త బిపీక న్యూస్ :

ప్రతి ఒక్కరూ ఇతరులకు హాని కలిగించకుండా ధర్మమార్గంలో నడవాలని, గురువులు చూపిన సన్మార్గాన్ని అనుసరించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ శివకుమార్, పిలుపులోకకల్యాణ సోమవారం బర్దీపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో లోకకల్యాణం, రైతుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ నిర్వహించిన శత సహస్ర లక్ష జప యజ్ఞంలో ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ముందుగా రాజగోపురం వద్ద అర్చకులు ఎమ్మెల్యేలకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతిర్లింగాలకు రుద్రాభిషేకం, మహా మంగళహారతి నిర్వహించారు. ఆశ్రమ పీఠాధిపతులు అవధూతగిరి మహారాజ్, డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యేలు లక్ష జప యజ్ఞంలో పాల్గొని పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతిలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజి కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ నీలా వెంకటేశం, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,కౌన్సిలర్ సుజిత విశ్వేశ్వర్,గ్రామ సర్పంచ్ రాజు ఉ వార్డ్ మెంబర్ లు,సర్పంచ్ లు సోహెల్, మొగులయ్య, నాయకులు శశి వర్ధన్ రెడ్డి,పాటు స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.





కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటాం

ఎమ్మెల్యే మాణిక్ రావు మాజి డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్

సంగారెడ్డి సెప్టెంబర్ 28, వార్త బిపీక న్యూస్ :


బిఆర్ఎస్ పార్టీ నాయకులను అకారణంగా అరెస్ట్ చేసిన పార్టీ కార్యకర్తలను పోలీస్ స్టేషన్‌లో పరామర్శించిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, మాజి డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, మండలాల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, సంజీవ్, నర్సింలు, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, కౌన్సిలర్ లు అబ్దుల్లా, పాండు, మహిపాల్,జాకీర్, దీపక్, ప్రవీణ్, వివిధ గ్రామాల సర్పంచ్ లు మాజి సర్పంచ్ లు , మాజి ఎంపీటీసీ లు, నాయకులు కార్యకర్తలు తదితరులు స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ కు చేరుకుని కార్యకర్తలకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, చైర్మన్ నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, అకారణంగా అరెస్టులు చేయడం సరికాదని కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా వారి పక్షాన నిలబడి న్యాయం కోసం పోరాడుతామన్నారు.



మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి వర్ధంతి

జహీరాబాద్, సెప్టెంబర్ 28, వార్త బిపీక న్యూస్ :

పస్తాపూర్ మాజీ సర్పంచ్ ప్రతాపరెడ్డి వర్ధంతి సందర్భంగా ఎస్వీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన స్మరణ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్, తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ పాల్గొని నివాళులర్పించారు.ఈ సందర్భంగా తన్వీర్ మాట్లాడుతూ ప్రతాపరెడ్డి ప్రజా సేవలు, పస్తాపూర్ అభివృద్ధికి చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ యూనుస్, మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీనామా చేయాలి

డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖ రెడ్డి









సంగారెడ్డి, సెప్టెంబర్ 28, వార్త బిపీక న్యూస్ :

కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్వర్ రాజీనామా చేయాలని డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖ రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన దేశవ్యాప్త నిరసన పిలుపులో భాగంగా సోమవారం నాడు సంగారెడ్డిలో పాత బస్టాండు అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆందోళన చేపట్టారు. డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలను వివిధ మార్గాల్లో భయపెట్టి అధికారంలో కొనసాగాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సంఘం పనితీరు, ఓటర్ల జాబితా సవరణపై తీవ్ర విమర్శలు చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై పారదర్శకత, వివరణ కోరుతూ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నామన్నారు. మాజీ డి సి సి అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ఓట్ల చోరీ అంశాన్ని రాహుల్ గాంధీ గత రెండేళ్లుగా చెపుతున్నారని అన్నారు. ఎన్నికలు జరిగిన ప్రతిసారీ బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని కాంగ్రెస్ ఆరోపిస్తూ వస్తుందన్నారు తనకు కూడా 14 రకాల పత్రాలు సమర్పించిన ప్పటికీ నోటీసు వచ్చిందని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ప్రజలంతా ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ఎస్ఐర్ కు సంబంధించి అన్ని పత్రాలు సమర్పించినప్పటికీ నారాయణఖేడ్ నియోజకవర్గంలో రెండు లక్షల ఓట్లకు సంబంధించి సుమారు 40 వేల మందికి నోటీసులు వచ్చాయని తెలిపారు. దళితులు, మైనార్టీలను లక్ష్యంగా చేసుకుని ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్నారని ఆరోపించారు. జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీ సురేష్ షెట్కర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన బీహార్, పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ ఆరోపిస్తోందన్నారు. ఇదే విధానాన్ని దక్షిణ భారతదేశంలోనూ కొనసాగిం చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రతి నియోజకవర్గంలో వేలాది ఓట్లు తొలగించారన్న ఆరోపణలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని అన్నారు. . ప్రతి నియోజకవర్గంలో వేలాది ఓట్లు తొలగించారన్న ఆరోపణలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని అన్నారు. రాజ్యాంగాన్ని, ఓటు హక్కును పరిరక్షించేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు.అనంతరం కలెక్టరేట్ లోని అడిషనల్ కలెక్టర్ సంగీత కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి నీల మధు, కాంగ్రెస్ మహిళా నాయకురాలు కాటా సుధారాణి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తూపాజి అనంతకిషన్, సీడీసీ చైర్మన్ రాత్రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ కూన వనిత సంతోష్, సదాశివపేట మున్సిపల్ చైర్పర్సన్ అంజమ్మ, కిరణ్ గౌడ్, కూన సంతోష్, గంగేరి శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





సంగారెడ్డి, సెప్టెంబర్ 28, వార్త బిపీక న్యూస్ :

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన అర్జీలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, అర్హత మేరకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు పాల్గొని ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలను స్వయంగా ఆలకించిన కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులకు దరఖాస్తులను పంపించి, వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో మొత్తం 65 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. వాటిలో సంగారెడ్డి 05,జహీరాబాద్ డివిజన్‌కు 05,అందోల్ డివిజన్‌కు ఎలాంటి వినతులు అందలేదని , కలెక్టరేట్‌కు 43 దరఖాస్తులు అందాయని, అందోల్ డివిజన్‌కు ఎలాంటి వినతులు అందలేదని వెల్లడించారు. ప్రజావాణిలో ప్రధానంగా రెవిన్యూ, హౌసింగ్, పెన్షన్లు, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్, మిషన్ భగీరథ గ్రిడ్, పోలీస్,సోషల్ వెల్ఫేర్ ,సెర్వే ఉ ల్యాండ్ రికార్డు , మహిళా, శిశు, వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, పి సి బి ,ఎల్ డి ఏం ,వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్ శాఖలకు సంబందించిన పిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, డీఆర్డీఓ జ్యోతి, సంగారెడ్డి ఆర్డీఓ రాజేందర్, బీసీ సంక్షేమాధికారి జగదీష్, సాంఘిక సంక్షేమాధికారి అఖిలేష్ రెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

ఓటరు జాబితా నుంచి పేర్ల తొలగింపుపై కాంగ్రెస్ నిరసన

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి అరెస్టు చేయాలి

జిల్లా సెవదళ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు

జహీరాబాద్, సెప్టెంబర్ వార్త బిపీక న్యూస్ :

ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియలో భారీగా ఓటర్ల పేర్లు తొలగించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా సెవదళ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు అన్నారు. సోమవారం ఏఐసీసీ, టీపీసీసీ, డిసిసి అదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని కోరారు. ఓటరు జాబితాల సవరణ పేరుతో దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఓటర్ల పేర్లు తొలగించారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటు హక్కు కోల్పోయే పరిస్థితి ఏర్పడటం ప్రజాస్వామ్య హక్కులకు భంగం కలిగించడమేనన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, అర్హులైన ప్రతి ఓటరుకు తమ ఓటు హక్కు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

TGTEL/26/A5513 వార్త దీపిక

బిసి స్మశాన వాటికకు మహర్దశ

తాండూర్ సెప్టెంబర్ 28, వార్త బిపీక న్యూస్ :

బీసీలందరూ ఏకమై ఆత్మగౌరవ దీక్షకు సిద్ధమయ్యేసరికి అధికారులు, నాయకులలో చలనము అనేది వచ్చిందని ఈ విషయమై, దీక్షకు ముందుగానే పనులు ప్రారంభించడం శుభసూచకం ఐక్యతకు ఉన్న బలం అని తాండూర్ బీసీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. తాండూర్ సాయిపూర్ రోడ్ లోని పోలీస్ స్టేషన్ వెనుకలో ఉన్న బీసీ స్మశాన వాటికలొ పారిశుద్ధ్య పనులు చేపట్టారు,గతంలో స్మశాన వాటిక అభివృద్ధికి ప్రతిపాదనలు ఉన్నప్పటికీ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం ఇతర కారణాల వలన నిధులు మంజూరులో జాప్యం జరగడం వలన పనులు కాస్త ఆలస్యమయ్యాయి. రాజకీయాలకు కులాలకు అతీతంగా అందరము కలిసి అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రహరి గోడ నిర్మాణము పారిశుద్ధము నీళ్లు ఇతర మౌలిక వసతులు మెరుగుపరిచి మోడల్ స్మశాన వాటికగా మార్చశ తీసుకొచ్చేందుకు కృషి చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ పట్లోళ్ల నిరజాబాల్ రెడ్డి అన్నారు. ఇక్కడి సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి వారి సహకారంతో పనులన్నీ త్వరగా సక్రమంగా పూర్తి చేస్తామని తెలియజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్ల నర్సింలు,పట్లోళ్ల బాల్రెడ్డి,సీనియర్ నాయకులు ప్రభాకర్ గౌడ్, కౌన్సిలర్లు,తదితరులు పాల్గొన్నారు.



చిన్న కోతల ద్వారా శస్త్రచికిత్సలు

యశోద హాస్పిటల్స్ థొరాసిక్ సర్జన్ డాక్టర్ రోహన్ రెడ్డి

సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 28, వార్త బిపీక న్యూస్ :

ఛాతీకి సంబంధించిన వివిధ వ్యాధులకు యశోద ఆసుపత్రి అధునాతన వైద్య సేవలను అందిస్తోంది అని యశోద హాస్పిటల్స్ థొరాసిక్ సర్జన్ డాక్టర్ రోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం నాడు రెడ్లాస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మినిమల్లీ ఇన్వేసివ్ థొరాసిక్ సర్జరీ ద్వారా ఊపిరితిత్తుల క్యాన్సర్, అన్నవాహిక క్యాన్సర్, ఛాతీలోని కణితులు తదితర సమస్యలకు చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు ఆయన తెలిపారు. రోగులు త్వరగా కోలుకుని సాధారణ కార్యకలాపాలకు తిరిగి వెళ్లే అవకాశం ఉంటుందని వివరించారు. గత పదేళ్లలో థొరాసిక్ సర్జరీ రంగంలో అనేక మార్పులు వచ్చాయని తెలిపారు. ఆధునిక సాంకేతికత, ముందస్తు వ్యాధి నిర్ధారణ, వివిధ విభాగాల వైద్యుల సమన్వయంతో సంక్లిష్టమైన ఛాతీ సంబంధిత వ్యాధులకు కూడా సమర్థవంతమైన చికిత్స అందించగలుగు తున్నామని పేర్కొన్నారు.అధునాతన ఆపరేషన్ థియేటర్లు, హైడెఫినిషన్ ఇమేజింగ్ సిస్టమ్స్, ఆధునిక సర్జికల్ ప్లాట్‌ఫారమ్‌లతో పాటు థొరాసిక్ సర్జన్లు, పల్మనాలజిస్టులు, ఆంకాలజిస్టులు, అనస్థీషియాలజిస్టులు, క్రిటికల్ కేర్ నిపుణులతో కూడిన మల్టీడిసిప్లినరీ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.ప్రారంభ దశలో గుర్తించిన ఊపిరితిత్తుల క్యాన్సర్, అన్నవాహిక వ్యాధుల నుంచి ఛాతీలోని కణితులు, సంక్లిష్టమైన థొరాసిక్ అత్యవసర పరిస్థితుల వరకు సమగ్ర చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న వారికి ఊపిరితిత్తుల మార్పిడి అవసరమైతే అందుకు సంబంధించిన అధునాతన సేవలను కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వివరించారు.



మత్తు మహమ్మారికి దూరంగా ఉండాలి



ఆరోగ్య బాటలో యువత
విద్యార్థులకు నషా ముక్త్ భారత్ అవగాహన

కోహీర్, సెప్టెంబర్ 28, వార్త బిపీక న్యూస్ :

మండల పరిధిలోని దిగ్వాల్ జెడ్పీహెచ్ఎస్‌లో సోమవారం నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, వాటి ప్రభావంతో ఆరోగ్యంపై తలెత్తే సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిన్న వయస్సులోనే మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే మంచి అలవాట్లను అలవర్చుకుని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పాటించాలని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబం, సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటే ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన సమాజాన్ని నిర్మించవచ్చని కార్యక్రమంలో పేర్కొన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాల దుష్ప్రభావాలను తెలుసుకుని, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జకీర్ హుస్సేన్, వైద్యాధికారి డాక్టర్ బి. నవీన్‌కుమార్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ పోరుబాట

నిరసన కాంగ్రెస్
దర్నాకు తరలిన
కాంగ్రెస్ పార్టీ
నాయకులు
సీఈసీ
రాజీనామాకు
డిమాండ్

కోహీర్, సెప్టెంబరు 28, వార్త బిపీక న్యూస్ :



ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన పోరుబాటలో భాగంగా సోమవారం కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. ఏఐసీసీ, టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి కోహీర్ మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ఓటర్ల హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ఓట్ల చోరీ వ్యవహారంలో పక్షపాత నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపిస్తూ కేంద్ర ఎన్నికల సంఘంపై విమర్శలు చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ధర్నా సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ఓటర్ల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా ఎన్నికల వ్యవస్థను పటిష్టం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కోహీర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు టీ. సువర్ణ మల్లన్న పాటిల్, వెంకటాపూర్ సర్పంచ్ అశోక్, మద్రి సర్పంచ్ వసంత అనిల్, కవేలి కృష్ణ, కవేలి మాజీ ఉపసర్పంచ్ నర్సిములు, చింటూ, ఎసయ్య తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

ఇర్ఫాని దర్గా 24 వ ఉర్సు ఉత్సవాలు

సంగారెడ్డి, సెప్టెంబర్ 28, వార్త బిపీక న్యూస్ :

జిల్లా కేంద్రం పరిధిలో గల శివారులోని ఇర్ఫాని దర్గా 24 వ ఉర్సు ఉత్సవాలు అక్టోబర్ 1,2వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఇర్ఫాని దర్గా పీఠాధి ఉమర్ బీన్ అహ్మద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 1న గంధం ఊరేగింపు, అఖిల భారత కవి సమ్మేళనంలో ప్రపంచ ప్రఖ్యాత కవులు పాల్గొంటారని పేర్కొన్నారు. 2న దీపారాధన, ఖవ్వాలి అన్నదాన కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. భక్తులు వివిధ ప్రాంతాలు ఇతర జిల్లాల రాష్ట్రల నుండి పాల్గొంటారని తెలిపారు.





యదేచ్ఛగా ఇసుక రవాణా

గుట్టు చప్పుడు కాకుండా ఇసుకాసురులు
నదిలో నుండి తవ్వుతాం... అమ్ముకుంటాం..

తాండూర్, సెప్టెంబర్ 28, వార్త బిపీక న్యూస్ :

తాండూర్ కాగ్న నది నుంచి ఇసుక అక్రమ రవాణా యదేచ్ఛగా సాగుతోంది అధికారులు అండదండతోనే ఈ చీకటి దందా జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఇసుక అక్రమ రవాణా నిరోధించాల్సిన కొందరు అధికారులు మాఫియాతో కుమ్మక్కై ముడుపులు అందుకుంటున్నానని ఆరోపణలు వస్తున్నాయి, తాండూర్ కాకినాడ నది నుంచి యదేచ్ఛగా రోజు రోజుకు మితిమీరిన ఇసుక రవాణా జరుగుతుందని అక్రమార్కుల భరతం పట్టాల్సిన అధికారులే (పోలీసు, రెవిన్యూ, గనులు) అడ్డదారిలో ముడుపులు అందుకొని చూసి చూడనట్టు ఉంటున్నారని ప్రజల నుంచి ఆరోపణలు వెళ్ళు వెత్తుతున్నాయి. గతంలో దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసిన ఇసుక మాఫియా తన కోరలు చాచుతోనే ఉంది ఇకనైనా అధికారులు కళ్ళు తెరిచి ఇసుక మాఫియా కు అడ్డుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.



ఒక ఫోన్ తోనే ఆర్టీసీ బస్సుల సమాచారం

తాండూర్, సెప్టెంబర్ 28, వార్త బిపీక న్యూస్ :

ఆర్టీసీ ప్రయాణికులు బస్సుల సమాచారం ఇక ఒక్క ఫోన్ తోనే తెలుసుకునే అవకాశం కల్పించినట్లు డిపో మేనేజర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం తాండూర్ ఆర్టిసి బస్సులో ఎంక్వయిరీ నెంబర్ 9063469572 ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెంబర్కు ఫోన్ చేసి ప్రయాణికులు తమ గమ్యానికి వెళ్లే బస్సుల వివరాల సమయం, ఇతర ప్రయాణ సమాచారాన్ని తెలుసుకోవచ్చని తెలిపారు. హత్యవసర సమయంలో ఈ నెంబర్ ద్వారా అవసరమైన సమాచారాన్ని పొందవచ్చు అని తెలిపారు. ఆర్టీసీ అందిస్తున్న ఈ సేవలు ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని తాండూర్ డిపో అధికారులు కోరారు.

తాండూరులో ఆర్టీసీ ప్రయాణికులకు కొత్త సౌకర్యం

September 28, 2026



Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984